# పత్రికా ప్రకటన

తేది.21.06.2018.

## డ్రిల్లింగ్ పైపులను దొంగిలించిన ముగ్గురు నిందితుల అరెస్ట్

### *వారి వద్ద నుండి 24 డ్రిల్లింగ్ పైపులను స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.21.06.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, విజయ మిల్క్ ఫ్యాక్టరీ వెనుక అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ముగ్గురు నిందితులు విజయవాడ నగరంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో, జింకాన గ్రౌండ్స్‌లో పెట్టిన డ్రిల్లింగ్ పైపులు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి దొంగతనానికి పాల్పడిన 24 డ్రిల్లింగ్ పైపులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**</u>

1) విజయవాడ, రాజీవ్ నగర్‌కు చెందిన కిలారపు వెంకట రాజేష్(21)
2) విజయవాడ, నున్న గ్రామానికి చెందిన సుంకరి విజయకుమార్(20)
3) విజయవాడ, నున్న గ్రామానికి చెందిన బత్తుల శివయ్య(25)

పై నిందితులు ముగ్గురు స్నేహితులు వీరు మట్టి పని, డ్రైనేజ్ పని, డ్రిల్లింగ్ పని మరియు డ్రైవింగ్ చేయడం వంటి పనులు చేస్తుండగా వీరికి ఉన్న చెడు వ్యసనాలకు వీరు సంపాదించిన సంపాదన వారి వ్యసనాలకు సరిపోక వీరు పని చేసే చోటు చిన్న చిన్న దొంగతనాలు చేస్తు వాటి ద్వారా వారి వ్యసనాలను తీర్చుకొనుచుండాగా, వీరు ముగ్గురు కలసి ది.11.06.2018వ తేది అర్థరాత్రి సమయంలో జింకాన గ్రౌండ్‌లో 71 డ్రిల్లింగ్ పైపులలోడుతో ఉన్నటువంటి ట్రాక్టర్‌ను వీరు వైర్లను కలపడం ద్వారా ట్రాక్టర్‌ను స్టాట్ చేసి జింకాన గ్రౌండ్ నుండి తీసుకుని విజయవాడ, విజయా మిల్క్ ఫ్యాక్టరీ వెనుక కాళీ ప్రదేశంలో 24 డ్రిల్లింగ్ పైపులను దొంగిలించి వాటిని అక్కడ దాచి, మిగిలిన పైపులతో కూడిన ట్రాక్టరును ఎవరికీ అనుమానం రాకుండా తిరిగి జింకానా గ్రౌండ్ నుండి తీసుకుని వచ్చిన యదాస్థానంలో పెట్టడం జరిగింది.

ఈ క్రమంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు వారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.21.06.18న విజయవాడ, విజయవాడ, విజయా మిల్క్ పాల ఫ్యాక్టరీ వెనుక సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న పై ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్దన దొంగిలించిన డ్రిల్లింగ్ 24 పైపులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--